ఆయుధాల పరిజ్ఞానంపై పట్టు ఉండాలి

ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొన్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 15 : పోలీసు అధికారులు సిబ్బంది ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆయుధాల పరిజ్ఞానంపై పట్టు కలిగి ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. శనివారం జడ్చర్లలోని డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్‌హక్, డీఎస్పీ లింగయ్య, ఆర్ఐ అడ్మిన్ నరసింహా, సీఐలు శివశంకర్, రాజేందర్‌రెడ్డి, సైదులు, ఎస్సైలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

మరికల్, ఫిబ్రవరి 15 : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రాంరెడ్డి గత ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖా రెడ్డి, నాయకులు రవికుమార్, శ్రీనివాసులు, రామస్వామి, బసంత్, అశోక్‌కుమార్, సంపత్‌కుమార్, రాజవర్ధన్‌రెడ్డి, నర్సిములు, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, ప్రకాశ్, మతీన్, హన్మిరెడ్డి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మక్తల్ పట్టణాధ్యక్షుడు చిన్న హన్మంతు

మక్తల్, ఫిబ్రవరి 15 : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి స్థానిక నివాసంలో శనివారం భారత రాష్ట్ర సమితి క్యాలెండర్, డైరీని మక్తల్ పట్టణాధ్యక్షుడు చిన్న హన్మంతు ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో హన్మంతు మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. కేసీఆర్ సారథ్యంలో అన్నిరంగాల్లో రాష్ట్రంగా అగ్రగామిగా పేరొందిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మి ప్రజలు నిలువుగా మునిగారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, అన్వర్ హుస్సేన్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు అస్గర్ అలీ, రాజన్న, నర్సింహారెడ్డి, అమ్రేశ్, రాజు, మాన్నన్, రాజు, సాగర్, సాధిక్, శివారెడ్డి, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్క నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 15 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా శనివారం జడ్చర్లలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మొక్కలు నాటారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కౌన్సిలర్ జ్యోతితో కలిసి ఆమె మొక్కలు నాటి నీళ్లుపోశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈనెల 17వ తేదీన ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భరత్‌కుమార్, నిజాం పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The Public in general are hereby informed that my client Smt. Ramsetty Kalyani, W/o. R.Dinesh Kumar, R/o. Flat No. 205, Srirama Enclave, 3-3-68, Chappal Bazar, Kachiguda, Hyderabad is intending to purchase Agriculture Land ad-measuring 01 acre in Sy.No. 4/part & 5/part, situated at Kucherkal Village, Balanagar Mandal, Mahaboobnagar District from Sri S.Padma Reddy & other (The Family Members and Legal heirs of Late Sri Laxma Reddy) of Kucherkal Village, Balanagar Mandal, Mahaboobnagar District and paid substantial amount as advance and earnest money. Now my client is contemplating to complete the sale transaction.

If anybody got any objection in respect of the said property may contact the under signed within 15 days from the date of this publication. Any objection raised thereafter will not be entertained.

M/s M.GOVERDHAN REDDY, R.SAI RAJ REDDY, Advocates
Plot No. 6, Sri Malani Colony, Tarbund, Sec'bad- 9,
Mobile: 9866118803.

రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నాం

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 15 : చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సనాతన సందేశ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముంతాజ్ శనివారం ప్రకటనలో తెలిపారు. శ్రీ రామరాజ్యం ట్రస్ట్ పేరుతో అనేక మందిని మోసం చేస్తు చిత్రహింసలకు గురి చేస్తున్నా వీర రాఘవరెడ్డిని హిందు సమాజం క్షమించదని మండిపడ్డారు. ఎలాంటి భావాజ్వాలాలు లేని వ్యక్తి రంగరాజన్ ఒక దళితుని భుజాలపై ఎత్తుకొని ఆలయ ప్రవేశం చేసిన ఆయనపై దాడి చేయడం హేమమైన చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥ప్ర॥
8686166354, 7842520780.
NT-MBNR

CHANGE OF NAME

★ I, CHANDRAGIRI VENKATA LEELA, R/o. F.No. 404, Ishwarya Apts., NR-LIC Off, Palsabgutta, Mahabubnagar-509 001. Changed My Name as BACHU LEELA, W/o. Bachu Nagaraju.
NT-329801

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇసుక సరఫరాకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి

- ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే చర్యలు
- ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలు సీజ్
- కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్నా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 : జిల్లాలో అడ్డాకుల మండలంలో కన్మనూర్ రీచ్, పోన్నకల్‌లో రెండు ఇసుక రీచ్‌ల నుంచి మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వ, స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఆన్‌లైన్‌లో ఇసుక సరఫరాకు బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీసు అధికారులు, తాసీల్దార్, ఎస్‌హెచ్‌లు, ఇరిగేషన్, హౌసింగ్ అధికారులతో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇసుక సరఫరా, అక్రమ రవాణాను ఆరికట్టడంపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన మిగతా ఇసుక రీచ్‌లను ప్రారంభించి మన ఇసుక వాహనం ద్వారా, స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కూడా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక కొరత ఉన్న చోట క్రషర్ ఇసుక ఉపయోగించవచ్చని, వినియోగదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి 16న హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఫిల్టర్ ఇసుక తయారీ నిషేధం కనుక ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల టాస్క్‌ఫోర్స్ కమిటీలను కలెక్టర్ ఆదేశించారు. పోలీసు శాఖ ఎస్‌హెచ్‌వో, తాసీల్దార్, ఎంపీవోఏ, ఈ ఇరిగేషన్ అధికారులతో ఏర్పాటు చేసిని మండల టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలు సీజ్ చేసి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డీఎస్పీలు తనిఖీలు నిర్వహించి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక ఆక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, గనుల శాఖ సంచాలకుడు సంజయ్ కుమార్, భూ గర్భజన వనరుల శాఖ డీడీ రమాదేవి, డీఆర్డీవో నర్సింహులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 : జిల్లా అభివృద్ధిలో టీజీవో సభ్యులు భాగస్వామ్యం కావాలని, టీజీవోల ఐక్యత ఎప్పుడూ విచ్ఛినం కారాదని కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే యెన్నం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మీ హక్కుల కోసం పోరాడాలన్నారు. టీజీవోల సమస్యలను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి ప్రతి ఒక్క టీజీవో సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణగౌడ్, జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, కార్యదర్శి వరప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీనుగౌడ్, యాదగిరి, నాయకులు టైటస్‌పాల్, రవీందర్, చంద్రకళ, సంధ్య, రవీందర్, జగమోహన్ రెడ్డి, గంగాధర్, సతీశ్, జగదీశ్, సాయిలుగౌడ్, బాలకిషన్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం'

- పేట డీఎస్పీ లింగయ్య

పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

మరికల్, ఫిబ్రవరి 15 : నేరాల నిర్మూళనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గజ్జలమ్మగడ్డలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల రక్షణకు, భద్రతకు వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. మొత్తం 150 ఇండ్లను పోలీసులు తనిఖీ చేశారు. ఎవరైన కొత్త వ్యక్తులు గ్రామాల్లో ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మొత్తం 7 మంది పోలీసులు 6 బృందాలుగా విడిపోయి గ్రామంలో తనిఖీలు చేశారు. నారాయణపేట జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా మారడమే ఎస్పీ యోగేశ్‌గౌతమ్ లక్ష్యమన్నారు. సుమారు 65 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు ఒక్క కారును స్వాధీనం చేసుకొని సంబంధిత ధ్రువపత్రాలు చూపించాక వదిలిపెట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ రోడ్డుభద్రతా నియమాలను పాటించాలని కోరారు. గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. కార్యక్రమంలో మరికల్ సీఐలు రాజేందర్‌రెడ్డి, శివశంకర్, ఎస్సైలు రాము, రమేశ్, కృష్ణంరాజు, రేవతి, మహేశ్వరి, నవీద్, ఏఎస్సైలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బాలానగర్, ఫిబ్రవరి 15 : మండలంలోని దుందుభీ వాగులో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మాచారం శివారులోని వాగులోంచి ఇసుక లోడుతో గుండేడు వైపు వెళ్తున్న ట్రాక్టరును గుండేడు శివారులో తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే మండలంలోని జీడిగుట్టతండా శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మరో ట్రాక్టరును పట్టుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

18న కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 18వ తేదీన బీసీ కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో అగ్రవర్ణాలను ఎక్కువ చూపి, 19లక్షల మంది బీసీ జనాభాను తగ్గించడం బాధకరమన్నారు. సమగ్ర కులగణన చేపట్టేందుకు బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిల్లాస్థాయి పోటీలు ప్రారంభం

బాలానగర్, ఫిబ్రవరి 15 : మండలంలో యంగ్‌స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. మహబూబ్‌నగర్ – రంగారెడ్డి జిల్లాల మధ్య రెండు రోజులపాటు నిర్విహించే పోటీలను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అశ్వినీరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రారంభించారు. సాయంత్రం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌యాదవ్, గణేశ్‌గౌడ్, బాలునాయక్ పాల్గొన్నారు.

చింతకుంట ఎస్సై బదిలీ

ఎస్సైగా విధుల్లో చేరిన రామ్‌లాల్ నాయక్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 15 : చిన్నచింతకుంట ఎస్సై శేఖర్ బదిలీపై నారాయణ పేట వీఆర్‌కు వెళ్లారు. నారాయణపేట వీఆర్ ఎస్సైగా ఉన్న రామ్‌లాల్ నాయక్ చింతకుంట స్టేషన్‌కు బదిలీపై వచ్చి శనివారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా చింతకుంట స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు నాయకులు కొత్తగా వచ్చిన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

జడ్చర్ల, ఫిబ్రవరి 15: జడ్చర్ల మండలంలోని మల్లెబోయిన్‌పల్లి 33/11కెవి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు జడ్చర్ల విద్యుత్‌శాఖ ఏఈ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం దుయం 10 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌సరఫరా నిలివేయడం జరుగుతుందని అందుచేత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ వెంకటయ్య కోరారు.

76 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఊట్కూర్, ఫిబ్రవరి 15 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 76పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ధనుంజయగౌడ్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారులతో కలిసి ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా 44, 783 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల్లో వసతులను కల్పిస్తామన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ఊట్కూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని ఎడవెల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు శనివారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు మాట్లాడుతూ బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు అమ్మాయిలను మధ్యలో బడి మాన్పించొద్దని సూచించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనిత, హెచ్ఎం ఉన్నారు.

చెరువు తూములు తెరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

తాసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 15 : జడ్చర్ల మండలం నసుర్లాబాద్ పెద్దచెరువు తూములను అనుమతులు లేకుండా తెరచి వాగులో నీళ్లు వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ రైతులు శనివారం జడ్చర్ల తాసీల్దార్, సీఐకు ఫిర్యాదు చేశారు. కొన్నిరోజులుగా నసుర్లాబాద్ చెరువు నీళ్లను కొందరు దొంగతనంగా తుములు తెరచి వాగులోకి వదులుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువులో చేపల వేట కోసం చెరువు నీళ్లను తగ్గించేందుకు కొందరు రాత్రి పూట తూములను తెరచి వాగులోకి నీళ్లను వదులుతున్నారని పేర్కొన్నారు. చెరువు తూములు తెరుస్తుండటంతో చెరువు నీళ్లు పంటపొలాల్లోకి చేరుతున్నాయని, దీంతో వరి పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

వరి పొలంలోకి విసిరేసిన సిలిండర్

మద్దూర్(కొత్తపల్లి), ఫిబ్రవరి 15 : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రేకుల ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. గ్రామస్థులు వివరాల మేరకు.. మద్దూర్ మండలంలోని భీంపూర్ గ్రామానికి చెందిన అంజిలమ్మ కుటుంబం రేకులఇంట్లో నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి వంట చేస్తుండగా సిలిండర్ రెగ్యులేటర్ వద్ద లీకేజీ కావడంతో మంటలు వ్యాపించి గుడిసెకు నిప్పంటుకున్నది. భయంతో కుటుంబ సభ్యులు బయటకు రాగా చుట్టుప్రక్కల వారు గమనించి వెంటనే సిలిండర్‌ను పక్కనే ఉన్న వరి పొలంలోకి విసిరేశి మంటలను అదుపు చేశారు. అంజిలమ్మ చిన్నపాటి గాయాలతో బయటపడింది. అలాగే నిత్యావసర వస్తువులు, సామగ్రి, కొంతనగదు నష్టం జరిగిందని తెలిపారు. ఆమెకు ప్రభుత్వం ఆర్థికసాయం చేయాలని కోరారు.

సంత్ సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లాలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించిన గిరిజనులు
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

బాలానగర్ : ఎంపీ డీకే అరుణను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 15 : సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. మనం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం, సంస్కృతిని కాపాడుకుంటు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, చందర్‌నాయక్, ఛత్రూనాయక్, రామునాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

జడ్చర్ల నియోజకవర్గంలో..

జడ్చర్ల/నవాబ్‌పేట/బాలానగర్, ఫిబ్రవరి 15 : జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శనివారం గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల మండలంతోపాటు రాజాపూర్, బాలానగర్, నవాబ్‌పేట మండలాల్లో నిర్వహించిన సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని భోగ్‌బండార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గిరిజనులు జడ్చర్లలో సంత్‌సేవాలాల్ మహారాజ్ చిత్రపటంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా రాజాపూర్ మండల కేంద్రంలో గిరిజనులు భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ చేపట్టారు. బాలానగర్ మండలం పెద్దాయపల్లి స్టేజీ సమీపంలోని సేవాలాల్ ఆలయం వద్ద నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ లు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నీ ల్యానాయక్, శంకర్‌నాయక్, భాస్కర్‌నాయక్, తులసీరాంనాయక్, గోపాల్‌నాయక్, ఠాకూర్‌నాయక్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఫిబ్రవరి 15 : సంత్‌సేవాలాల్ మహారాజ్‌ను సమాజంలో ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దతండాలో సంత్ సేవాలాల్ ఆలయంలో ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆ నాడు సేవాలాల్ మహారాజ్ ఎన్నో కష్టాలను భరించి పేదల అభివృద్ధి కోసం పాటుపడిన మహానీయుడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ప్రభాకర్‌చారి, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, గిరిజన సంఘం నాయకులు హర్యానాయక్, రామురాథోడ్, లాలునాయక్, ఆంజనేయులు, తారునాయక్, బీక్యానాయక్, కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఫిబ్రవరి 15 : సేవాలాల్ అందరికీ ఆదర్శ పురుషుడని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని బుడ్డెగానితండాలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫ్రిబవరి 15 : మండల కేంద్రంలో గిరిజనల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో గిరిజనులు ర్యాలీ చేపట్టి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు.

సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 15 : బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయం తి సందర్భంగా మండలంలోని ఆయా గిరిజన తండాల్లో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి, మాజీ సర్పంచ్ గీతా, మాజీ సర్పంచ్ నీలేశ్ నాయక్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌నాయక్, సూర్యనాయక్, గోపాల్, బాలాజీ, పాండునాయక్, పాండు, ప్రభు నాయ క్, పాండునాయక్, శ్రీకాంత్, దేవేందర్ పాల్గొన్నారు.